అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..




## వర్షాకాలం సమీపిస్తుంది

- వరంగల్ మళ్లీ వరదలో మునిగిపోవాల్సిందేనా?

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -73 మంగళవారం 20 మే 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -6 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# నల్లమల అభివృద్ధికి ప్రత్యేక కృషి

- నల్లమల డిక్లరేషన్ ఆవిష్కరణ
- గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు
- రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు
- ఇందిర సౌర గిరిజల వికాసం' పథకం ప్రారంభం
- నల్లమలను ఆదర్శంగా నిలుపుతానన్న సిఎం రేవంత్




**అమ్రాబాద్,మే19(జర్నలిస్ట్ వార్త):** నల్లమల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పోడు భూములను వ్యవసాయానికి అనుకూలంగా మారుస్తున్నా మని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో 'ఇందిర సౌర గిరిజల వికాసం' పథకాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా 'నల్లమల డిక్లరేషన్'ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు చేపడతామని తెలిపారు. అనంతరం నల్లమల ప్రాంతం గురించి సీఎం ప్రసంగించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారని నాటి రోజులను సీఎం గుర్తు చేశారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే తన గుండె ఉప్పొంగిపోతోందన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రైతులకు గుడ్ న్యూస్ చెప్పారు. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తామని శుభవార్త చెప్పారు. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే**మిగతాది 2లో...**

# భారత్ ఏమైనా ధర్మసత్రమా?



**140 కోట్లమందితో అవస్త పడుతున్నాం...**

**: శ్రీలంక వ్యక్తికి సుప్రీంకోర్టు ఘాటు ప్రశ్న**

**శ్రీలంక శరణార్థి అభ్యర్థనను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు**

**భారత్ ప్రపంచ శరణార్థులకు ధర్మశాల కాదని స్పష్టం**

**జనాభాతో మేమే సతమతమవుతున్నామన్న జస్టిస్ దత్తా**

**ఆర్టికల్ 19 హక్కులు కేవలం భారత పౌరులకేనని ఉద్ఘాటన**

**'ముంబై, మే19(జర్నలిస్ట్ వార్త):**
'ప్రపంచంలోని శరణార్థులందరికీ ఆశ్రయం కల్పించడానికి భారతదేశం ఏమీ ధర్మసత్రం కాదు. ఇప్పటికే 140 కోట్ల జనాభాతో మేం ఇబ్బందులు పడుతున్నాం. విదేశీ పౌరులందరినీ చేర్చుకోవడానికి ఇది ధర్మశాల కాదు," అంటూ సుప్రీంకోర్టు ఓ శ్రీలంక జాతీయుడిపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తనకు ఆశ్రయం కల్పించాలంటూ సదరు వ్యక్తి పెట్టుకున్న పిటిషన్‌ను శుక్రవారం కొట్టివేసింది. ఈ దేశంలో స్థిర నివాసం కల్పించాలనే హక్కు మీకెక్కడిదని ఘాటుగా ప్రశ్నించింది. జస్టిస్ దిపాంకర్ దత్తా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. శ్రీలంకలో ఒకప్పుడు క్రియాశీలంగా ఉన్న లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్‌టీటీఈ) ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్నాయన్న ఆరోపణలపై 2015లో సదరు శ్రీలంక జాతీయుడిని భారత్ లో అరెస్టు చేశారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం (%ఖాూాూ%) కింద 2018లో ట్రయల్ కోర్టు అతడిని దోషిగా నిర్ధారించి, పదేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే, 2022లో మద్రాస్ హైకోర్టు ఈ శిక్షను ఏడేళ్లకు తగ్గించింది. శిక్షాకాలం పూర్తయ్యాక దేశం విడిచి వెళ్లాలని, అప్పటివరకు శరణార్థుల శిబిరంలో ఉండాలని ఆదేశించింది.

# మళ్లీ కోవిడ్ కలకలం

- నటి శిల్పా శిరోద్కర్‌కు పాజిటివ్



**ముంబై, మే19(జర్నలిస్ట్ వార్త):** కొత్తగా మరోమారు కోవిడ్ విజృంభిస్తోందన్న వార్తల నేపథ్యంలో తాజాగా కోవిడ్ ఆందోళన కలిగిస్తో ంది. తాను కొవిడ్ బారిన పడినట్టు బాలీవుడ్ నటి శిల్పా శిరోద్కర్ తెలిపారు. సోషల్ మీడియా వేదికగా **మిగతాది 2లో...**

# 12 మంది పాక్ ఏజెంట్లు అరెస్ట్



**న్యూఢిల్లీ,మే19(జర్నలిస్ట్ వార్త):**దేశంలో ఇప్పటికీ దాదాపు డజన్‌కు పైగా రహస్య ఏజెంట్లు వివిధ ప్రాంతాలలో పట్టుబడ్డారు. పాకిస్థాన్‌కు కీలక సైనిక రహస్య సమాచారం చేరవేతల అభియోగాలతో , ఇంటలిజెన్స్ వర్గాల నిఘాలో పట్టుబడ్డ దారిలో ట్రావెటర్ యూ ట్యూబర్ జ్యోతి, ఇతరులు అనేకులు ఇప్పటి వరకూ అరెస్టు అయ్యి ఇంటరాగేషన్‌లను ఎదుర్కొంటున్నారు. పాకిస్థాన్ ఇరుగుపొరుగు రాష్ట్రాలు పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లకు చెందిన వారే ఈ పట్టుబడ్డవారిలో ఉన్నారని అధికారిక ప్రకటనలతో వెల్లడైంది. పహల్గాం ఉగ్రదాడి, తరువాత ఆపరేషన్ సిందూర దశల్లో ఇంటలిజెన్స్ వర్గాల నిఘాలో ఏజెంట్లను అరెస్టు చేశారు. పంజాబ్‌నుంచి ఆరుగురు, హర్యానా నుంచి ఐదుగురు , యుపి నుంచి ఒక్కరు పట్టుబ డ్డారు. పలు రకాలుగా పొరుగుదేశం ప్రోద్బ లాలకు లొంగి వీరు రహస్య సమాచారం తెలియ చేసినట్లు, కొందరు తాము ఏమి చేస్తున్నామనేది తెలియని దశలో ఏజెంట్లుగా మారినట్లు వెల్లడైంది. పాకిస్థాన్ ఇంటలిజెన్స ఆపరేటివ్స్ (పిఐఒ)లకు కీలక సమాచారం వెల్లడించడం వీరి డ్యూటీగా మారింది. పూర్తి స్థాయి దర్యాప్తుల తరు వాత ఈ డజన్ మంది ఏ మేరకు సమాచారం ఏ స్థాయిల్లో లోగుట్టు అందించారనేది వెల్లడి కానుంది. ప్రత్యేకించి పాక్ గూఢచారి సంస్థ ఐఎస్ఐ ఆపరేషన్ క్రమంలోనే భారతీయులు అనేకులు పాక్ ఏజెంట్లు అయినట్లు తెలిసింది. ఎక్కువగా భారత భద్రతా సంస్థలతో సంబంధాలు ఉన్న యువతను విద్యాధికులను నిరుద్యోగులను ఎంచుకుని వారికి భారీ స్థాయి ధనం , ఇతరత్రా విలాసాలకు అలవాటు చేసి ఈ విషవలయంలోకి దింపినట్లు గుర్తించారు.



**ఆందాల పోటీలకు రూ.300 కోట్లు...**

# పుష్కరాలకు రూ.35 కోట్లా ...?

- రేవంత్‌ను నిలదీసిన బండి సంజయ్

కాళేశ్వరం:మే 19: సరస్వతి పుష్కరాల సందర్భంగా గోదావరి, ప్రాణహిత, అంతర్వాహినిగా సరస్వతి కలయికతో ప్రఖ్యాతిగాంచిన త్రివేణి సంగమంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నేడు పుణ్యస్నానం చేశారు. అనంతరం ముక్తేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన **మిగతాది 2లో...**

# డిక్లరేషన్లు కాదు.. డెడికేషన్ కావాలి

- గతంలో ప్రకటించిన డిక్లరేషన్లు ఏమయ్యాయి
- కాంగ్రెస్ నల్లమల డిక్లరేషన్‌పై హరీష్ విమర్శలు



**హైదరాబాద్,మే19(జర్నలిస్ట్ వార్త):** ఆర్భాటంగా డిక్లరేషన్లు ప్రకటించడమే తప్ప.. అమలు చేసే డెడికేషన్ మాత్రం అస్సలు లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. అమలు చేస్తామన్న రైతు డిక్లరేషన్ ఆగమైపోయింది.. బీరాలు పలికిన బీసీ డిక్లరేషన్ దిక్కు లేకుండా పోయిందని.. ఇప్పుడు కొత్తగా నల్లమల డిక్లరేషన్ తెరమీదకు తీసుకొచ్చారని మండిపడ్డారు. పైన పటారం లోన లొటారం డిక్లరేషన్ల పేరిట దంబాచారమని సెటైర్ వేశారు. తాను నల్లమల బిడ్డనని గొప్పలు చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి.. తనను కలుసుకోవడానికి వచ్చిన అమాయక చెంచు బిడ్డలను అరెస్టు చేసి తన నిరంకుశ నైజాన్ని మరోసారి బయటపెట్టు-కున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. ఎక్కడిక్కడ ముందస్తు అరెస్టులు చేసి, చెంచు ఉద్యమ నాయకులను నిర్భందించి నల్లమల డిక్లరేషన్ ప్రకటించడమే ప్రజా పాలనా అని ప్రశ్నించారు. ఎప్పటిలాగే **మిగతాది 2లో...**

**కబ్జాదారుల పీడ వదిలించిన**

# హైడ్రా

- డైమండ్ ఎస్టేట్ లే ఔట్‌లో ఆక్రమణల కూల్చివేత
- కోర్టు తీర్పు మేరకు చర్యలు తీసుకున్న అధికారులు


2లో.

# మరో నాలుగు రోజులు వర్షాలు..

- ఉపరితల ఆవర్తన ప్రభావం
- తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షాలు



**హైదరాబాద్,మే19(జర్నలిస్ట్ వార్త):** మరో నాలుగు రోజులపాటు తెలంగాణలో వర్షాలు కురియనున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పాడిన ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మరో నాలుగు రోజులపాటు- తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. సోమ, మంగళవారాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు, మరికొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు తెలిపింది. నేడు కామారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణ్‌పేట్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ, గద్వాల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన మోస్తరు వర్షాలు, **మిగతాది 2లో...**

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



## ఆందాల పోటీలకు రూ.300 కోట్లు... పుష్కరాలకు రూ.35 కోట్లా ...?

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడుతూ, 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే పుష్కారాల స్నానం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద పుష్కర పండగకు విడుదల చేసిన 35 కోట్ల రూపాయలు ఏర్పాట్లకు సరిపోవన్నారు. యూపీ రాష్ట్రంలో కుంభమేళా కు 50 కోట్ల మందికి బీజేపీ ప్రభుత్వం సరిపడ నిధులు విడుదల చేసి ఘనంగా నిర్వహించిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. పుష్కరాలను కుంభమేళ తరహాలో కోట్లాది మందిని తరలించి ఘనంగా నిర్వహించే వాళ్ళమని చెప్పారు. అందాల పోటీలకు రూ. 300 కోట్లు విడుదల చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్యాత్మికతకు రూ. 35 కోట్లు వెచ్చించడం ఏంటి? అని ప్రశ్నించారు.పుష్కరాలను ఈ ప్రాంతానికి పరిమితి చేయడం పద్ధతి కాదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. వచ్చే పుష్కరాలకు ఎక్కువ బడ్జెట్ విడుదల చేసి ఘనంగా నిర్వహించాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగడంతో కాళేశ్వరానికి చెడ్డపేరు వచ్చిందని.. పుష్కరాలతోనైన మంచి పేరు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ముక్తీశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి గత ప్రభుత్వం కోట్లు వెచ్చించిన నిధులు విడుదల చేయలేదని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన రూ. 200 కోట్ల హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## మళ్లీ కోవిడ్ కలకలం

(మొదటి పేజీ తరువాయి)

పోస్టు పెట్టారు. జాగ్రత్తగా ఉండాలని, మాస్కులు తప్పనిసరిగా ధరించాలని అభిమానులకు విజ్ఞప్తి చేశారు. శిల్ప త్వరగా కోలు కోవాలని పలువురు అభిమానులు, నెటిజన్లు కామెంట్లు- పెడుతున్నారు. 'కొవిడ్ జర్నీ మళ్లీ మొదలైందా?' అంటూ సందే హం వ్యక్తం చేస్తు న్నారు. సింగపూర్, హాంకాంగ్, థాయ్‌లాండ్.. తదితర దేశాల్లో ఇటీ-వల కొవిడ్ కొత్త కేసులు ఎక్కువగా నమోదు కావడం గమనార్హం.మహేశ్‌బాబు సతీమణి నమ్రతా శిరోద్కర్ సోదరి శిల్పా శిరోద్కర్. ఈ బాలీవుడ్ నటి 'బ్రహ్మ' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టారు. పలు హిందీ సీరియళ్ల లో కీలక పాత్రలు పోషించిన ఆమె 'బిగ్‌బాస్ 18' (హిందీ) కంటెస్టెంట్‌గా అందరికీ పరిచయం. ఇదిలావుంటే క్రికెటలర్ ట్రావిస్ హెడ్ కూడా కోవిడ్ బారిన పడ్డట్లు వార్తలు వస్తున్నాయి.

## కాళేశ్వరం కమిషన్ గడువు పొడిగింపు

**హైదరాబాద్,మే19(జర్నలిస్ట్ వార్త):** కాళేశ్వరం ప్రాజెక్టు విఆరణ కమిషన్ గడువును ప్రభుత్వం మరోమారు పొడిగించింది. కాళేశ్వరం నిర్మాణంలో జరిగిన అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. మరో రెండు నెలలపాటు- గడువు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జులై నెలాఖరు వరకు గడువు పెంచుతున్నట్లు పేర్కొంది. ఇటీ-వల ఈ కమిషన్ విచారణను పూర్తి చేసింది. త్వరలోనే ప్రభుత్వానికి నివేదికను అందించనుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన లోపాలు, వైఫల్యాలపై గతేడాది నుంచి విచారణ జరిపింది. బ్యారేజీల డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ అంశాలపై విచారించింది. సాంకేతిక, ఆర్థిక, విధానపరమైన అంశాలపై ఇంజినీర్లు, ఉన్నతాధికారులు, ఇతరులను ప్రశ్నించింది. వారి నుంచి అఫిడవిట్లు- తీసుకొని వాటి ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది.

## ప్రమాదస్థలిని ఎందుకు సందర్శించలేదు

- ప్రజల ప్రాణాలపై కూడా దృష్టి పెట్టరా..?
- సిఎం రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్,మే19(జర్నలిస్ట్ వార్త):** అందాల పోటీలకే కాదు సామాన్య ప్రజలకు కడా రక్షణ కల్పించాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాద ఘటన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కెటిఆర్ ఫైరయ్యారు. అందాల పోటీల మీద పెట్టే ఖర్చు.. ప్రజల ప్రాణాలు కాపాడడానికి కూడా పెట్టాలని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘటనా స్థలానికి వచ్చి బాధితులను పరామర్శించాలని డిమాండ్ చేశారు. పాతబస్తీలో ఆదివారం జరిగిన అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో సోమవారం అగ్ని ప్రమాద ప్రదేశానికి వెళ్లి కెటిఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులను ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఈ కుటుంబంలో జరిగిన విషాద ఘటన ఇంకొకరికి జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఇంత పెద్ద అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అంబులెన్స్‌లో ఆక్సిజన్ మాస్క్ లేకుండా, ఫైర్ ఇంజన్‌లో నీళ్ళు లేకుండా ఘటనా స్థలానికి రావడం వల్లనే మా కుటు-oబ సభ్యులను కోల్పోయాం అని బాధితులు చెప్తున్నారని అన్నారు. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంలో మరణించిన వారి కుటు-oబాలకు రూ.5 లక్షలు కాదు.. రూ.25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. కాగా, ఈ ప్రమాదంపై స్పందించిన ప్రభుత్వం.. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి ప్రకటించారు.

## నల్లమల అభివృద్ధికి ప్రత్యేక కృషి

(మొదటి పేజీ తరువాయి)

ఆదర్శంగా మారుస్తామని అన్నారు. దిగ్గజ కంపెనీలతో పోటీపడేలా శిల్పారామం దగ్గర మహిళలకు స్టాళ్లు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. సన్నబియ్యం లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి భోజనం చేసి వచ్చానని గుర్తు చేశారు. నేడు ప్రతి పేదవాడి ఇంటికీ సన్న బియ్యం అందుతోందని తెలిపారు. ఇప్పటి వరకు రైతుల కోసం రూ.60వేల కోట్లు- ఖర్చు చేశామని సీఎం వెల్లడించారు. గతంలో వరి వేస్తే ఉరే అని ఆనాడు అన్నారు.. ఆ దొర మాత్రం వందల ఎకరాల్లో వరి వేసుకున్నారు.. మీరు వరి పండిస్తే బోనస్ ఇస్తామని మేము చెప్తున్నాం.. పేదలకు సన్నబియ్యం ఇస్తున్నాం.. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే ఎవరూ తినేవారు కాదు.. రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి ఆదుకున్నాం. నిత్యావసరాల ధరలు తగ్గించడంలో మనమే నంబర్ వన్ అని కేంద్రం చెప్పింది.. శాంతి భద్రతల్లో కూడా మనమే నంబర్ వన్‌లోనే ఉన్నాం.. రాష్ట్ర ఆదాయంలో కూడా తెలంగాణ నంబర్ వన్ అని కేంద్రమే చెప్పింది.. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల కోసం రూ.60 వేల కోట్లు- ఖర్చు చేశాం అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే నా గుండె ఉప్పొంగిపోతోంది. పాలమూరు, నల్లమల ప్రాంత వాసినని గర్వంగా చెప్పుకొంటా. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ఈ ప్రాంతం రుణం తీర్చుకుంటున్నా. దేశంలో ఎక్కడ ప్రాజెక్టులు కట్టాలన్నా పాలమూరు వాసులను పిలిచేవారు. ఇక్కడి ప్రజలు కట్టిన ప్రాజెక్టులు నేడు దేశానికి వెన్నెముకగా నిలిచాయి. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తాం. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తాం. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే ఆదర్శంగా మారుస్తాం అన్నారు. పహల్గాం ఘటన తర్వాత ప్రధాని అంటే ఇందిరాగాంధీలా ఉండాలనే చర్చ వచ్చింది. ఆమె గతంలో పాకిస్థాన్‌తో యుద్ధం చేసి ఆ దేశాన్ని రెండు ముక్కలు చేశారు. 50 ఏళ్ల తర్వాత ఇందిరాగాంధీ పేరు చెప్పుకొంటున్నాం. దేశానికి స్వేచ్ఛనిచ్చిందే కాంగ్రెస్. అందరికీ భూములు ఇచ్చి ఆత్మగౌరవం నింపాలన్నది మా పార్టీ నినాదం. ప్రతి ఆదివాసీ గుండెల్లో ఇందిరమ్మ ఉంటు ందని రేవంత్ అన్నారు. అనంతరం సతీమణితో సహా సీఎం రేవంత్‌రెడ్డి కొండారెడ్డిపల్లె శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లారు. అక్కడ సీఎం దంపతులు, మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సభాపతి గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహా, సీతక్క పాల్గొన్నారు.

# భారత్ ఏమైనా ధర్మసత్రమా?

**(మొదటి పేజీ తరువాయి)** దీంతో, సదరు శ్రీలంక తమిళ జాతీయుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. తాను వీసాపైనే భారత్‌కు వచ్చానని, స్వదేశంలో తనకు ప్రాణహాని ఉందని, తన భార్యాపిల్లలు ఇక్కడే స్థిరపడ్డారని తన పిటిషన్‌లో పేర్కొన్నాడు. శిక్ష పూర్తయి దాదాపు మూడేళ్లు కావస్తున్నా తనను ఇంకా నిర్బంధంలోనే ఉంచారని, దేశం నుంచి పంపించే ప్రక్రియ కూడా ప్రారంభించలేదని వాపోయాడు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛకు రక్షణ), ఆర్టికల్ 19 (ప్రాథమిక హక్కులు - వాక్ స్వాతంత్ర్యం, సంచార స్వేచ్ఛ వంటివి) కింద తమకు హక్కులున్నాయని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు.

పిటిషనర్ వాదనలపై జస్టిస్ దత్తా తీవ్రంగా స్పందించారు. "భారత్ ధర్మసత్రం కాదు" అని వ్యాఖ్యానించారు. పిటిషనర్‌ను చట్ట ప్రకారమే నిర్బంధంలోకి తీసుకున్నారని, కాబట్టి ఆర్టికల్ 21 ఉల్లంఘన జరగలేదని స్పష్టం చేశారు. ఆర్టికల్ 19 హక్కులు కేవలం భారత పౌరులకు మాత్రమే వర్తిస్తాయని తేల్చిచెప్పారు. "ఇక్కడ స్థిరపడటానికి మీకేం హక్కు ఉంది?" అని కోర్టు సూటిగా ప్రశ్నించింది.తాను శరణార్థినని, శ్రీలంకలో తన ప్రాణాలకు ముప్పు ఉందని పిటిషనర్ తరఫు న్యాయవాది పదేపదే విన్నవించినప్పటికీ, ధర్మాసనం అంగీకరించలేదు. "భారతదేశం మీ కోసం ఎదురుచూడటం లేదు. మీరు కోరుకుంటే మరో దేశానికి వెళ్లవచ్చు" అని సూచిస్తూ పిటిషన్‌ను కొట్టివేసింది. చట్టప్రకారం నిర్దేశించిన ప్రక్రియ పూర్తయిన తర్వాత పిటిషనర్‌ను శ్రీలంకకు పంపించాలని అధికారులను ఆదేశించింది.

## కబ్జాదారుల పీడ వదిలించిన హైడ్రా

- డైమండ్ ఎస్టేట్ లే ఔట్‌లో ఆక్రమణల కూల్చివేత
- కోర్టు తీర్పు మేరకు చర్యలు తీసుకున్న అధికారులు



**హైదరాబాద్,మే19(జర్నలిస్ట్ వార్త)::** భాగ్యనగరంలో మరోసారి హైడ్రా కూల్చివేతలు కొనసాగాయి. హైదర్‌నగర్ లో ఉద్రిక్తతల నడుమ హైడ్రా కూల్చివేతలు జరిగాయి. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేసారు. దీంతో స్థానికులు, హైడ్రా సిబ్బందికి వాగ్వాదం నెలకొంది. హైదర్‌నగర్‌లో భారీగా పోలీసులు మోహరించారు. కూకట్‌పల్లి పరిధి హైదర్‌నగర్‌లోని డైమండ్ ఎస్టేట్ లేఅవుట్‌ను ఆక్రమణదారుల చెర నుంచి హైడ్రా విడిపించింది. ఇక్కడ ప్లాట్లను కొనుగోలు చేసిన 79 మంది బాధితులకు న్యాయం చేసింది. గత సంవత్సరం సెప్టెంబర్‌లో 79 మంది బాధితులకు ఈ స్థలం చెందుతుందని హైకోర్టు తీర్పునిచ్చింది. అయినా కబ్జాదారులు స్థలాన్ని ఖాళీ చేయకపోవడంతో బాధితులంతా హైడ్రాకు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ప్లాట్‌లోని యజమానులను కూల్చివేతలను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. సోమవారం తెల్లవారుజాము నుంచి హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. భారీ పోలీసు బందోబస్తు నడుమ హైదర్‌నగర్‌లో కూల్చివేతలు చేస్తోంది. దాదాపు 20 ఏళ్లుగా కొనసాగుతున్న వివాదానికి హైడ్రా పరిష్కారం చూపినట్లు తెలుస్తోంది. తొమ్మిదిన్నర ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 79 మంది ప్లాట్ల ఓనర్లు హైడ్రాకు మద్దతు తెలిపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా హైదర్‌నగర్‌లో ఈ స్థలాన్ని ఆక్రమించి పార్కింగ్ పెట్టి డబ్బులు వసూలు చేస్తున్న పరిస్థితి. ఓ ప్రైవేటు- వ్యక్తి ఈ ఆక్రమణలకు పాల్పడటంతో ఆ స్థలం యజమానులు హైకోర్టును ఆశ్రయించారు. దాదాపు 20 ఏళ్లుగా బాధితులు పోరాటం చేస్తున్నారు. చివరకు హైకోర్టు ఆదేశాలతో హైడ్రా రంగంలోకి దిగింది. ఈ భూమికి సంబంధించి ఎనిమిది నెలల క్రితమే తీర్పు వచ్చినప్పటికీ ప్రైవేటు వ్యక్తి ఖాళీ చేయకపోవడంతో హైడ్రా రంగ ప్రవేశం చేసి కూల్చివేతలు చేపట్టింది. హైదర్‌నగర్ నుంచి మియాపూర్ వెళ్లే మార్గంలో కూల్చివేతలు కొనసాగాయి. చుట్టూ షెడ్లను నిర్మించి అక్రమ పార్కింగ్ ఏర్పాటు- చేశారు. ఈ స్థలం అంతా కూడా హెచ్ఎమ్‌డీఏ లే అవుట్‌కు చెందినది. ఈ విషయాన్ని హైడ్రా నిర్ధారించింది. హైడ్రా చీఫ్ రంగనాథ్ ఇటీవల హైదర్‌నగర్‌లో ఆక్రమణలకు గురైె స్థలం వద్దకు వచ్చి పరిశీలించారు. డాక్యుమెంట్లను పరిశీలించిన తర్వాత హైడ్రా సిబ్బంది ఈరోజు నేరుగా కూల్చివేతలు చేపట్టింది. కూల్చివేతల సమయంలో ఈ స్థలాన్ని ఆక్రమించిన వ్యక్తి హైడ్రా సిబ్బందిని అడ్డుకునేందుకు యత్నించాడు. అతడిని వెంటనే అదుపులోకి తీసుకుని కూల్చివేతలు కొనసాగిస్తున్నారు. హైడ్రాకు సంబంధించిన వందలాది మంది సిబ్బందితో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. జేసీబీల సహాయంతో పెద్ద ఎత్తున కూల్చివేతలు చేబడుతోంది.ఇటీవల కాలంలో హైడ్రా పోలీస్‌స్టేషన్ ఓపెన్ చేసిన తర్వాత మరింత దూకుడు పెంచింది. ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు ఉన్నాయనే దానిపై తమ దృష్టికి వస్తే ఫిర్యాదులను స్వీకరించి విచారణ జరిపిన తర్వాత చర్యలు తీసుకుంటామని హైడ్రా చీఫ్ రంగనాథ్ చెబుతున్నారు. కూకట్‌పల్లి మండలం హైదర్‌నగర్ డివిజన్‌లోని సర్వే నెంబర్ 145లో 9 ఎకరాల 27 గుంటల స్థలంలో డైమండ్ ఎస్టేట్స్ లేఅవుట్ విస్తరించింది. ఇందులో మధ్యతరగతి ప్రజలు 79 మంది 2000 సంవత్సరంలో ప్లాట్లు- కొనుగోలు చేశారు. అనంతరం ఆ స్థలం తనదని శివ దురా ప్రసాద్ అనే వ్యక్తి మరి కొంతమందితో కలిసి ఆక్రమణకు పాల్పడ్డాడు. అనంతరం ప్లాట్ల యజమానులను స్థలంలోకి రాకుండా హైకోర్టు నుంచి స్టే తీసుకువచ్చారు. దీంతో బాధితులందరూ కోర్టుకు వెళ్లి 2024 సెప్టెంబర్‌లో స్థలాలను దక్కించుకున్నారు. న్యాయస్థానం ప్లాట్ల యజమానులకు అనుకూలంగా తీర్పు ఇచ్చినా కబ్జాదారులు స్థలాన్ని ఖాళీ చేయలేదు. బాధితులను లేఅవుట్‌లోకి రాకుండా అడ్డుకున్నారు. హైడ్రా సోమవారం ఉదయం భారీ పోలీసు బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాల తొలగింపు చేపట్టింది.యజమానులు హర్షం వ్యక్తం చేస్తూ హైడ్రా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మరో నాలుగు రోజులు వర్షాలు..

(మొదటి పేజీ తరువాయి)

కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు- పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాల్లో ఎల్లో అలర్ట్స్ జారీ చేసింది. వర్షాల కారణంగా ఎండ తీవ్రత తగ్గనుంది. పగటిపూట ఉష్ణోగ్రతలు ఐదు డిగ్రీల మేర తగ్గే అవకాశముంది. బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో నైరుతి రుతుపవనాలు మరింత వేగంగా విస్తరిస్తున్నాయి. ప్రస్తుతం అండమాన్ నికోబార్ దీవుల్లో రుతుపవనాలు పూర్తిగా విస్తరించి ఉన్నాయి. తొలుత ఈ నెల 27న కేరళ తీరాన్ని తాకుతాయని ఐఎండీ అంచనా వేసింది. అయితే, కాస్త ముందుగా 24నే కేరళ తీరంలోకి ప్రవేశించి, జూన్ మొదటి వారంలోనే తెలంగాణలోకి ప్రవేశించే అవకాశాలు కనిపిస్తున్నాయి.రెండు మూడు రోజుల్లో దక్షిణ అరేబియా, మాల్దీవులు, కొమోరిన్ సహా బంగాళాఖాతం లోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించనున్నాయి. మరోవైపు మధ్య మహారాష్ట్ర సహా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ వరకు 0.9 కి.మీ ఎత్తులో ఓ ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. ఆగ్నేయ బంగాళాఖాతం నుంచి కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా కర్ణాటక వరకు మరో ద్రోణి కొనసాగుతోంది. వీటి ప్రభావంతో రానున్న 24 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. మరోవైపు అంచనా వేసిన సమయానికంటే ముందుగానే రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశమున్నట్లు భారత వాతావరణశాఖ వెల్లడించింది.

## డిక్లరేషన్లు కాదు..డెడికేషన్ కావాలి

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ ప్రసంగంలో తెచ్చి పెట్టు-కున్న ఆవేశం తప్ప, కం-టె-ంట్ లేదు, కాం-టె-స్ట్ లేదని అన్నారు. ఆత్మస్తుతి పరనింద తప్ప, అక్కరకు వచ్చే ముచ్చట లేదని విమర్శించారు. అలవా-టైన ఊకదంపుడు ప్రసంగాన్నే అదే పనిగా దంచాడని అన్నారు. తమ పరిపాలన ప్రయోజానలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారని డబ్బా కొట్టు-కున్నడని చెప్పారు. అవును రేవంత్ రెడ్డి గారూ.. మీ అసమర్థ పాలనలో అమలు కాని హామీలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారు అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రుణమాఫీ ఎగ్గొట్టినందుకు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ బావురుమంటు-న్నందుకు.. కల్లాల దగ్గర పడిగాపులు కాస్తూ కన్నీరు పెట్టు-కుంటు-న్నందుకు.. వడగండ్లతో పంట నష్టపోయి గుండెలు బాదుకుంటు-న్నందుకు రైతులు.. మిమ్మల్నే గుర్తు చేసుకుంటున్నారని మండిపడ్డారు. మహాలక్ష్మి కింద నెల నెలా రావాల్సిన 2500 ఇంకా రావడం లేదని ఆడబిడ్డలు.. కల్యాణ లక్ష్మి కింద రావాల్సిన తులం బంగారం కోసం ఆడపిల్ల తల్లిదండ్రులు.. మీరిస్తామన్న స్కూటీ-ల కోసం ఆశగా ఎదురు చూస్తున్న యువతులు.. పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారని అన్నారు. విద్యాభరోసా కింద ఇస్తామన్న 5 లక్షల కార్డు కోసం విద్యార్థులు.. ఏడాదిలో ఇస్తామని చెప్పి ఏడాదిన్నర దాటు-తున్నారని 2లక్షల ఉద్యోగాల కోసం, ఏ నెలకు ఆ నెలకు ఖాళీలను భర్తీ చేస్తూ ప్రకటిస్తామన్న జాబ్ క్యాలెండర్ కోసం నిరుద్యోగులు గుర్తు చేసుకుంటు-న్నారని చెప్పారు. ఇంకా పింఛన్లు పెంచుతలేవని అవ్వాతాతలు, దివ్యాంగులు, నిస్సహాయులు.. డీఏ, పీఆర్సీ, పింఛన్ ప్రయోజనాల కోసం ఉద్యోగులు, రి-టైర్డ్ ఉద్యోగులు.. తమను ఎప్పుడు ప్రభుత్వంలో విలీనం చేస్తారా అని ఆర్టీసీ కార్మికులు నిత్యం నిన్నే తలుచుకుంటున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి అతిశయోక్తులు ఎట్లా ఉంటాయంటే, అమాస నాడు పున్నమి వెన్నల అనగలడని హరీశ్‌రావు సె-టైర్ వేశారు. ఓవైపు నోటిఫికేషన్ల కోసం నిరుద్యోగులు కండ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తుంటే, నిరుద్యోగులే నోటిఫికేషన్లు వద్దంటు-న్నారని తుపాకీ రాముని డైలాగులు పేలుస్తూ కామెడీ చేస్తున్నడని అన్నారు. దేశాలు తిరిగి తెచ్చామని ప్రచారం చేసుకుంటు-న్న పెట్టు-బడుల వ్యవహారం ఎట్లుందంటే, సచ్చిపోయిన బర్రె పగిలి పోయిన కుండెడు పాలు ఇచ్చిందన్న చందంగా ఉందన్నారు. అసలు ఆరు గ్యారెంటీల ఊసెత్తడమే మానేసిండు. ఇంతకన్నా మోసం, దగా ఇంకేం ఉంటుందని మండిపడ్డారు. గుడ్డిలో మెల్ల అన్నట్లు రాష్ట్రం దివాలా, దివాలా అన్న పాట మాత్రం పాడలేదు. నెంబర్ వన్ రాష్ట్రం అని మాట మార్చిండు అన్నారు. రేవంత్ రెడ్డి రంగులు మార్చే తీరును చూసి నల్లమల అడవుల్లోని ఊసరవెల్లులు కూడా నివ్వెరపోతున్నాయని విమర్శించారు.

## నల్లమల డిక్లరేషన్ చారిత్రాత్మకం

- గిరిజనుల జీవితల్లో వెలుగులు నింపేది
- వెయ్యికోట్లతో రాజీవ్ యువవికాస్ ప్రారంభం: డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

**అమ్రాబాద్,మే19(జర్నలిస్ట్ వార్త):** భూమి కోసం ఈ గడ్డపై పోరాటాలు జరిగాయని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది అని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభ బహిరంగ సభలో డిప్యూటీ- సీఎం ప్రసంగించారు. నల్లమల డిక్లరేషన్ సందర్భంగా భట్టి మాట్లాడుతూ..సంక్షేమం కోసం తెచ్చిన గొప్ప కార్యక్రమం ఇదని, అటవీ సంపద ఫలాలు పూర్తిగా గిరిజనులకే దక్కాలని చెప్పారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజన కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని, భూములే కాదు వాటిని చదును చేసేందుకు నిధులు ఇస్తున్నామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రతి పైసా ప్రజలకే ఖర్చు చేస్తోందని, నిత్యం ప్రజల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. గిరిజనులు ఆత్మగౌరవంతో బతకాలనే ఈ కార్యక్రమం తెచ్చామని, తమపై చేసే అనవసర విమర్శలను కుట్రలగానే చూస్తామని అన్నారు. సంపద సృష్టిస్తాం.. సృష్టించిన సంపద పేదలకు పంచుతాం..ఇదే తమ నినాదమని భట్టి చెప్పారు. రూ.వెయ్యి కోట్లతో రాజీవ్ యువ వికాసం ప్రారంభి స్తున్నామని, జూన్ 2 న రాజీవ్ యువ వికాసం పత్రాలు కూడా ఇస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ గడ్డపై దశాబ్దాలుగా ఉన్న దున్నేవాడిదే భూమి నినాదాన్ని ఇందిరా సౌర గిరి జిల్లా వికాసం వంటి పథకాల ద్వారా చట్టాలుగా అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క మల్లు అన్నారు.తెలంగాణ గడ్డపై ఉన్న నినాదాలు చట్టాలుగా మారాలంటే మరో 20 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండాలన్నారు. నల్లమల డిక్లరేషన్‌ను తూచా తప్పక పాటించి నాలుగు సంవత్సరాల్లో ఈ రాష్ట్ర గిరిజనులకు ఫలితాలు అందిస్తామని మరోసారి హామీ ఇచ్చారు. ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం ప్రారంభం భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు.. దేశంలోనే గర్వించదగిన గొప్ప కార్యక్రమమని కొనియాడారు. జూన్ 2న గిరిజన యువతకు రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకం ద్వారా 1000 కోట్లు మంజూరు చేయబోతు న్నామని తీపి కబురు చెప్పారు. ఇది పేదల ప్రభుత్వం మన ప్రభుత్వం గుండెల్లో పెట్టు-కొని కాపాడుకోండని పిలుపునిచ్చారు.. ఇందిరా జల వికాసం ఆరంభం మాత్రమే కాబోయే రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో యావత్ క్యాబినెట్ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని నల్లమల్ల సాక్షిగా మాట ఇచ్చారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా ఓ ఉమ్మడి కుటుంబాన్ని, అద్భుతమైన సమాజాన్ని నిర్మించ బోతున్నామని తెలిపారు.



# ప్రజలకు కరెంట్ కష్టాలు లేకుండా చేస్తాం

## - పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి





రాయపర్తి/మే19(జర్నలిస్ట్ వార్త):ప్రజలకు కరెంట్ కష్టాలు లేకుండా చేయడమే కాంగ్రెస్ లక్ష్యం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని జగన్నాథపల్లి గ్రామంలో సుమారు రెండు కోట్ల 90 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న 33/11 కె.వి. నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనుల కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హను మాండ్లా ఝాన్సీ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికి నాణ్యమైన విధ్యుత్ అందిచడమే లక్ష్యం అని అన్నారు.నూతన సబ్ స్టేషన్ నిర్మాణంతో గ్రామంలో హై ఓల్టేజ్ సమస్యలు తీరుతాయని అన్నారు. త్వరితంగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు,సంవత్సరాలుగా రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు తొలగించేందుకు విద్యుత్ ఉపకేంద్రాని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ ఉపకేంద్రం ద్వారా చుట్టుపక్కల గ్రామాల వారికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ సబ్ స్టేషన్ మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రేడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి ఈ బిక్షపతి,తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్, ఏ ఈ లు రాజశేఖర్, రవళి,టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్,మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,ఆకుల సురేందర్ రావు, యూత్ అధ్యక్షుడు కళ్యాణ్,నంగునూరి అశోక్,మాచర్ల ప్రభాకర్,రెంటాల గోవర్ధన్ రెడ్డి,పెండ్లి మహేందర్ రెడ్డి,పాల్వంచ కోటేశ్వర్,ఎండీ నయీమ్, మాందాటి సుదర్శన్ రెడ్డి, ఎండీ ఆఫ్రోజ్,ఎండీ మహిమూద్,రంగా రెడ్డి,యాకుబ్ నాయక్, కృష్ణ, రవి, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం సమీపిస్తుంది

## - వరంగల్ మళ్లీ వరదలో మునిగిపోవాల్సిందేనా?

- నగరమంతా బురదమయంగా మారాల్సిందేనా? - గతంలో పరిస్థితులు అధికారులకు తెలిసినవే

- ప్రజా సంరక్షణ కోసం ఎలాంటి చర్యలు చేపట్టారు? - నగరంలో పలు ప్రాంతాలు జలమయంగా మారతాయి



గతంలో వరద ముంపుకు గురైన వరంగల్ స్థితి



హనుమకొండ కాళోజీ కళాక్షేత్రం సమీపంలో

**వరంగల్/మే 19(జర్నలిస్ట్ వార్త):** కొద్దిసేపు వర్షం పడితే హనుమకొండ కాళోజీ కళాక్షేత్రం సమీపంలో రహదారి బురదమయంగా మారిపోయింది. డ్రైనేజీ సిస్టం ఏం మాత్రం సంతృప్తిగా కనిపించడం లేదు. కాస్త వర్షం పడితేనే రహదారుల స్తంభించిపోయి, వాహనదారులు పట్టణ ప్రజలు అవస్థ పడాల్సిన పరిస్థితి ట్రై సిటి పరిధిలో దాపురించింది. గతంలో పలుమార్లు వర్షాల కారణంగా వరద నీరు చేరి, వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రై సిటీ పరిధిలో కొన్ని ప్రాంతాలు వర్షపు నీటితో మునిగిపోయిన సంఘటనలు ఉన్నాయి. పట్టణ పరిధిలో నివసిస్తున్న పలు ప్రాంతాల ప్రజల నివాసపు ఇళ్లల్లోకి వరద నీరు చేరి, ఇబ్బందులు పడిన సందర్భాలు ఉన్నాయి. ఇటీవల వాతావరణంలో రకరకాల మార్పులు చోటు చేసుకున్నాయి. పగలంతా కాస్త ఎండ వ్యాపించి, సాయంత్రం సమయానికల్లా వాతావరణం పూర్తిగా మారిపోతుంది. అప్పుడే వర్షాకాలం సమీపించిన మాదిరిగా వాతావరణం సంకేతమిస్తోంది. ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు వ్యాపిస్తున్నాయి. ఈ క్రమంలో నగర సమీపంలో నివసిస్తున్న ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. మళ్లీ వర్షాకాలం సమీపిస్తుంది, గతంలో మాదిరిగా నివాస ప్రాంతాలు వరద ముంపుకు గురై, ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుందా? అన్న అనుమానంతో ప్రజలు భయపడుతున్నారు. గతంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా హనుమకొండ సమీపంలోని వడ్డేపల్లి, భద్రకాళి చెరువుల నుంచి నీటి ప్రవాహం సమీపించి, సమీప ప్రాంతాలు గతంలో జలమయంగా మారిన సంగతి తెలిసిందే. ఆ సంఘటనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రజలు వరద నీటి కారణంగా అనుభవించిన ప్రతి సందర్భాన్ని అధికార యంత్రంగామంతా ప్రత్యక్షంగాను, పరోక్షంగాను గ్రహించిన సందర్భాలేనని ప్రజలు చెబుతున్నారు. మరి అలాంటి పరిస్థితులు ట్రై సిటిలోని ప్రజలు ఎదుర్కొన్నప్పుడు ప్రజా సంరక్షణ కోసం అధికార యంత్రం ఎలాంటి చర్యలు చేపట్టిందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వర్షపాతం పరిస్థితులు సమీపిస్తున్న కారణంగా గతంలో మాదిరిగానే ప్రస్తుతం వరద నీటికి గురై ప్రజలు ఇబ్బందులు పడాల్సిందేనా? మరోసారి నగర సమీపంలోని ప్రాంతాలు బురదమయంగా మారిపోయి ప్రజల జీవనశైలి భారంగా మారాల్సిందేనా? అన్న సందేహాలు తలెత్తుతున్నాయి.





### ముందస్తు చర్యలు ఏమీ ఉండవా?

హనుమకొండ కాళోజి కళాక్షేత్రం సమీపంలో డ్రైనేజీ వ్యవస్థ మొత్తం స్తంభించిపోయింది. వర్షం కారణంగా వరద నీరు రోడ్డుపైకి చేరి ప్రయాణికులను ఇబ్బంది పెట్టింది. ఈ క్రమంలో జెసిబి మిషనరీ సహాయంతో అప్రమత్తమైన అధికారులు అప్పుడే మరమ్మతు పనులు చేపట్టారు. సమస్య సమీపించినప్పుడే మరమ్మతు పనులు చేపడతారా? ప్రణాళికబద్ధంగా మందస్తు కార్యాచరణ ఎందుకు నిర్వర్తించలేకపోతున్నారని ప్రజలు నిలదీస్తున్నారు. ఇట్టి విషయమై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది..






# ముగిసిన వేసవి శిక్షణా శిబిరం





**పర్వతగిరి/మే19(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని స్థానిక జెడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో 15 రోజులపాటు నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరం సోమవారం విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమం సందర్భంగా క్యాంపు నిర్వాహకులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ ఈ వేసవి శిక్షణా శిబిరం వల్ల బాల బాలికలలో దాగి ఉన్న ప్రత్యేక నైపుణ్యాలను మరింత మెరుగుపరచుకోవడానికి అవకాశం లభించిందని అన్నారు. ఈ శిబిరానికి 100శాంతం హాజరైన విద్యార్థి హరిప్రసాద్ మాట్లాడుతూ వేసవికాలంలో సమయాన్ని వృధాగా గడపకుండా బాల బాలికలు శారీరక మానసిక ఉల్లాసంతో పాటు జీవన నైపుణ్యాల గురించి అవగాహన పొందే వీలు కలిగిందని తెలిపారు. చివరి రోజు సమ్మర్ క్యాంపు లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు క్రికెట్ ,క్యారమ్స్, స్కిప్పింగ్ ,డ్రాయింగ్ సాంగ్స్ ,డాన్స్, స్పోకెన్ ఇంగ్లీష్ వంటి అంశాలలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 70 మంది విద్యార్థులతో పాటు వాలంటీర్లుగా మహంకాళి రామస్వామి పి. అనిల్కుమార్, పీ ఈ టి సుప్రజ, జయరావు,తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి యధావిధిగా సాగునీరు అందించేందుకు సిద్ధం

## - వరంగల్ నీటిపారుదల శాఖ అధికారి ఎం. శంకర్



**వరంగల్/మే 19(జర్నలిస్ట్ వార్త):** జిల్లా పరిధిలోని ఖరీఫ్ సీజన్ వ్యవసాయానికి యధావిధిగా సాగునీరు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని సోమవారం వరంగల్ నీటిపారుదల శాఖ అధికారి ఇఇ అధికారి ఎం. శంకర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమకొండ, వరంగల్, ఖిల వరంగల్, వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు పరిధిలో ఆయకట్ట మొత్తం 98, 110 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని తెలిపారు. ఎస్సారెస్పీ, దేవాదుల కాలువల ద్వారా, చెరువులు, కుంటలు, ఇంకా చెప్పాలంటే బోర్లు, బావుల ద్వారా వ్యవసాయానికి సరిపడా సాగునీరు అందుతుందని వివరించారు. ప్రతి సీజన్ సాగునీటి కొరత ఏ మాత్రం వ్యాపించకుండా, రైతంగానికి సమృద్ధిగా సాగునీటిని అందిస్తున్నామని అన్నారు. రబీ సీజన్ లో వ్యవసాయానికి ఏ విధంగా సాగునీటిని అందించి, ప్రోత్సాహించామో అదేవిధంగా ప్రస్తుతం ప్రారంభం కానున్న ఖరీఫ్ సీజన్ వ్యవసాయ రంగానికి సాగునీటిని సమృద్ధిగా అందించనున్నామని పేర్కొన్నారు. వరంగల్ ఇరిగేషన్ పరిధిలోని చెరువులు, కుంటలు, దేవాదుల కాలువల పునరుద్ధరణ కార్యచరణలో భాగంగా ప్రారంభించిన మరమ్మత్తు పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రారంభించనున్న ఖరీఫ్ సీజన్ వ్యవసాయానికి సాగునీటిని అందించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

# నూతన వధూవరులకు ఎర్రబెల్లి ఆశీర్వాదం



**రాయపర్తి/మే19(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ల్యాదల్లయాకయ్య కుమారుడి వివాహ వేడుకలో సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మాజీ సర్పంచ్ కర్ర సరితరవీందర్ రెడ్డి,బద్దం వేణుగోపాల్ రెడ్డి,కొమ్ము రాజు,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా ఉంటా





**రాయపర్తి/మే19(జర్నలిస్ట్ వార్త):**పేద ప్రజలకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ద్వారా అండగా ఉంటానని ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మండలంలోని మహబూబ్ నగర్ గ్రామ మాజీ సర్పంచ్ బీరెల్లి సమక్క,కుమారుడు బిరెల్లి మహేందర్,మండల కేంద్రానికి చెందిన ఎండీ ఇమామ్ బి, కేశపురం గ్రామానికి చిలుముల సోమయ్య,ఆరే గూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు ఇంగిలి మోహన్ లు ఇటీవల వివిధ కారణాలతో మరణించగా సోమవారం మృతుల కుటుంబాలను ఆయన పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ లిజినుగు అనిమి రెడ్డి, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి,గాదె రవీందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, గారే నర్సయ్య, ఐత రాంచందర్, ముద్రబోయిన సుధాకర్, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చిలువేరు సాయి గౌడ్, కొమ్ము రాజు, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, బల్లెం యాదగిరి, మైస వెంకటేశం,చులుముల యాకయ్య, పున్నమయ్య, మల్లయ్య,నాగన్న,సుధాకర్, తదితరులు, పాల్గొన్నారు.

# నత్త నడకకు ఆనవాళ్లుగా ఇందిరమ్మ నమూనా ఇల్లు



**తల్లాడ/మే19(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం లో ఇందిరమ్మ ఇల్లు నమూనా పనులుమాత్రం నత్త నడకకు ఆనవాళ్లు గా మారాయి, పేదవాడి కి ఒక కల ఏదైనా ఉందంటే అది సొంత ఇల్లు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు కేటాయించిన నిధులతో 400 విస్తీర్ణంలో ఒక పడకగది హాలు మరుగుదొడ్డి స్థానం గది మెట్లు నిర్మించాలి ఆపై రంగులు వేసి విద్యుత్తు ఫ్యాన్లు ఇతర సదుపాయాలు కల్పించాలి ప్రజలు ఇందిరమ్మ ఇల్లు నమోదు చూసి ఇల్లు ఇలా నిర్మానించుకోవాలనే అవగాహన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రెవెన్యూ కార్యాలయంలో ఒక నమూనా ఇల్లు చూడగా మండల కేంద్రంలో మాత్రం ఇంద్రమ్మ ఇల్లు నమూనా పనులు నర్తనడకగా నడుస్తున్న సప్లై లేబర్ కి మాత్రమే వచ్చి అడగడంతో ప్రజలకు ఒక రెవెన్యూ అధికారి ఎలా ఉంటే మా పరిస్థితి ఏమిటని ప్రజలు అయోమయంలో ఉండిపడుతున్నారు.

# రక్తదానం శిబిరాన్ని ప్రారంభించినజక్కంపూడి చంద్రశేఖర్

## -జర్నలిస్టు వార్త విలేకరి నారపోగు ప్రసాద్, - అధిక సంఖ్యలో పాల్గొన్న యువత







తల్లాడ/మే19(జర్నలిస్ట్ వార్త): మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో జూనియర్ ఎన్టీఆర్ యూత్ ఆధ్వర్యంలో నేడు 20వ తారీఖున జరగబోయే జూనియర్ తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి నందమూరి ఫ్యాన్స్ తరపున అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని రక్తదానాన్ని అందించారు. రక్తదానాన్ని అందించిన యువకులకు నందమూరి ఎన్టీఆర్ ఫ్యాన్స్ తరపున పండ్లను జ్యూస్ లు అందించారు. ఈ సందర్భంగా జక్కంపూడి చంద్రశేఖర్, జర్నలిస్టు వార్త విలేకరు నారపోగు ప్రసాద్ మాట్లాడుతూ అన్ని దానాలు కన్నా రక్తదానం మిన్న అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేగళ్ల శ్రీనివాసరావు, నరపోగు ప్రసాద్, సుబ్బారావు, విజయ్, ఎన్నిక నరేష్ , లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీగా కల్లూరు ఆర్ డి ఓ కార్యాలయం



**కల్లూరు/మే19(జర్నలిస్ట్ వార్త):** కల్లూరు ఆర్డీవో కార్యాలయం లో ముఖ్య అధికారులు ఇతర మండలాలకు డిప్యూటేషన్ పై వెళ్ళడం తో కార్యాలయం ఖాళీగా ఉంది. ఈ విషయమై సోమవారం కల్లూరు ఆర్డీవో రాజేందర్ గౌడ్ నీ వివరణ కోరగా, డీఏఒ రమేష్ పెనుబల్లి ఇన్చార్జి తహసీల్దార్ గా, ఇద్దరు డీ టీ లు, ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లు భూభారతి ప్రాజెక్టు పై పనిచేసేందుకు నేలకొండపల్లి, బోనకల్ మండలాలకి వెళ్ళారు అని, మిగిలిన సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు అని తెలిపారు.ం

# స్థానిక సంస్థల ఎన్నికల కు సిద్ధంగా ఉండాలి -వినోద్ రావు



**ఎన్కూర్/మే19(జర్నలిస్ట్ వార్త):**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కు బీజేపీ నేతలు సిద్ధంగా ఉండాలి అని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు తాంద్ర వినోద్ రావు అన్నారు. సోమవారం ఎన్కుర్ మండలం జిన్నారం గ్రామంలో కార్యకర్తల సమావేశంలో వినోద్ రావు మాట్లాడుతూ కార్యకర్తల కు దిశానిర్దేశం చేశారు. ప్రజలు అందరూ బీజేపీ పార్టీ కి సానుకూలంగా ఉన్నారని పార్టీని ఇంకా మరింత గా ప్రజలకు చేరువయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల బీజేపీ నేతలు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ అనుమతి పొందిన డీలర్స్ వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి

## -ఏవో ఎండి తాజుద్దీన్



**తల్లాడ/మే19(జర్నలిస్ట్ వార్త):** వ్యవసాయ శాఖ అనుమతి పొందిన డీలర్స్ వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని ఏవో ఎండి తాజుద్దీన్ అన్నారు. వ్యవసాయ శాఖ అనుమతి పొందిన డీలర్ల వద్దనే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని తల్లాడ వ్యవసాయ ఆఫీసర్ ఎండి తాజుద్దీన్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వం అనుమతి లేని బీ టీ విత్తనాలు విక్రయిస్తే కొనుగోలు చేసిన రైతు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. విత్తనాలు కొనుగోలుకు డీలర్లు అడ్వాన్స్ వసూలు చేస్తే వ్యవసాయ శాఖ ఆఫీసర్లకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. స్థానిక పరిస్థితులకు అనుకూలంగా దిగుబడి వచ్చే నాణ్యమైన రకాలను రైతులు ఎంచుకోవాలని కోరారు. రైతులు గుర్తింపు పొందిన కంపెనీ విత్తనాలు మాత్రమే కొనుగోలు చేసి రసీదు పొందాలని సూచించారు.

# జాతీయ సెమినార్ నివేదికను సమర్పించిన కాకతీయ యూనివర్సిటీ అధ్యాపక బృందం





**వరంగల్/మే 19(జర్నలిస్ట్ వార్త):** మార్చి 21, 22 తేదీల్లో కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్రం అధ్యాపకుల బృందం జాతీయ సెమినార్ నిర్వహించిన సంగతి తెలిసిందే. సోమవారం సెమినార్ సంబంధిత సంకీర్ణ ప్రభుత్వాల ప్రాధాన్యత అనే అంశంపై రూపొందించిన నివేదిక, పుస్తకాలను ఐ సి ఎస్ ఎస్ ఆర్ ఎస్ ఆర్ సి హైదరాబాద్ కార్యాలయంలోని డైరెక్టర్ ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకృష్ణారెడ్డి లకు సమర్పించినట్లు కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్. సంకినేని వెంకటయ్య ఓ ప్రకటన ద్వారా తెలిపారు. వారు తెలిపిన ప్రకారం కృషి, పట్టుదలతో శ్రమించి 2 రోజులపాటు సెమినార్ నిర్వహించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కార్యచరణను పూర్తి చేసి, సంబంధిత నివేదికను సమర్పించినందుకు కాకతీయ యూనివర్సిటీ అధ్యాపక బృందాన్ని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య మండలి అభినందించినట్లు పేర్కొన్నారు. రెండు రోజులపాటు నిర్వహించిన సెమినార్ విజయవంతం కావడానికి పూర్వ విద్యార్థులతో పాటు ప్రస్తుతం అధ్యాపక బృందం సహాయ సహకారంతోనే సాధ్యమైందని ప్రొఫెసర్ వెంకటయ్య అధ్యాపక బృందంలోని ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట డాక్టర్ గడ్డం కృష్ణయ్య బిఓయస్, డాక్టర్ వడ్లకొండ సత్యనారాయణ, డాక్టర్ వాడపల్లి నాగరాజు, అంకిల శంకర్ స్కాలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ పై రైడ్



మధిర/మే19(జర్నలిస్ట్ వార్త): మధిర మునిసిపల్ కమిషనర్ సంపత్ కుమార్ ఆధ్వర్యములో సోమవారం పట్టణంలోని అన్ని హెూటల్ లపై, బేకరి లలో ఫుడ్ క్వాలిటీ చెక్ చేశారు. దుకాణలపై ప్లాస్టిక్ రైడ్ చేసి ప్లాస్టిక్ అమ్ముతున్న, వాడుతున్న షాప్ యజమానులకు సింగిల్ యూస్ ప్లాస్టిక్,పై అవగాహన తెలిపి ప్లాస్టిక్ కవర్ లు వాడకాన్ని నిషేధించాలని, నుండి ప్లాస్టిక్ కవర్ లు అమ్మినా, వాడినా, ఉపయోగించిన పట్టణ ప్రజలు, దుకాణం దారులు ప్లాస్టిక్ వాడిన అమ్మిన వారిపై పెద్దమొత్తంలో జరిమానా విధించబడుతుందని తెలిపారు. ప్లాస్టిక్ పై ప్రతి రోజు రైడ్ చేయబడును అని మునిసిపల్ కమిషనర్ తెలిపినారు. ఈ రైడ్ లో మధిర మునిసిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్, హెల్త్ అసిస్టెంట్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జీలుగు విత్తనాలు పంపిణి చేసిన...

## సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్





**వేంసురు/మే19(జర్నలిస్ట్ వార్త):**
వేంసూరు మండలం భరణిపాడు,కందుకూరు గ్రామాలలో రైతన్న లకు జీలుగు విత్తనాలను సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతీ ప్రభుత్వం అని తెలిపారు... కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వం అని తెలిపారు.. దేశం లో ఎక్కడ లేని విదంగా ఒక్క తెలంగాణ రాష్ట్ర %శీ% లోనే ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి బట్టి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల , మంత్రి పొంగులేటి రాష్ట్ర మంత్రులు ఆధ్వర్యంలో రైతు సోదరులకు అద్భుతమైన పథకాలు అందిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వైస్ చైర్మన్ వెంకటప్పరెడ్డి, కందుకూరు సొసైటీ చైర్మన్ గొర్ల సంజీవ రెడ్డి, సొసైటీ కూరపాటి నాని, ఏ ఓ, ఏఈఓ, ప్రభుత్వ అధికారులు, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు పుచ్చకాయల సోమిరెడ్డి మరియు వేంసూరు మండలం, కందుకూరు, భరణిపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతు సోదరులు, గ్రామస్తులు పాల్గొన్నారు..

# ప్రతివారం ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు ఇస్తున్నారు

## - గ్రామ, మండల స్థాయి అధికారులు ఏం చేస్తున్నారు? - ఇప్పటివరకు ఎన్ని సమస్యలు పరిష్కరించబడ్డాయి?



**వరంగల్/మే 19(జర్నలిస్ట్ వార్త):**
వరంగల్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, వరంగల్, నర్సంపేట ఆర్డీఓలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి బాధిత వర్గాలవారు సమర్పించిన వినతులను స్వీకరించారు. జిల్లా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. పరిష్కరించలేని దరఖాస్తులను అందుకు కారణాలను దరఖాస్తుదారునికి తెలియపరచాల్సిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారుల సూచించారు.

ప్రజావాణిలో వివిధ శాఖల వారీగా 128 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. అందులో రెవెన్యూ సమస్యలపై 54, పిడి హౌసింగ్ మున్సిపాలిటీ-7 దరఖాస్తులు, మిగతా శాఖలకు ఆసంబంధించిన 46 దరకాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించినట్లు వివరించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. త్రాగునీటి సమస్య తదితర అంశాలపై జిల్లా యంత్రాంగం నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డిసిఓ నీరజ, డిపిఓ కల్పన, వరంగల్ తహశీల్దార్ ఇక్బాల్, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణిలో ప్రతి వారం దరఖాస్తులు వస్తూనే ఉన్నాయి

సమస్యలతో సతమతమవుతున్న ప్రజలకు పరిష్కరించుకునే విధంగా ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని ఆచరణలోకి తీసుకువచ్చింది. ఈ కార్యక్రమాన్ని సంబంధిత అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ నిర్వహిస్తారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన అధికారు పాల్గొంటారు. గ్రామీణ స్థాయిలో ఉన్న సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి బాధితులు తమ గోడును వినిపిస్తున్నారు. అంటే మండల స్థాయి అధికారులు ప్రజలకు సేవలు అందించడంలో నిరాకరిస్తున్నారని ప్రజావాణి కార్యక్రమంలో సమర్పిస్తున్న వినతులు నిదర్శనం అవుతున్నాయి. తల చుట్టూ వేలిని తిప్పి చిట్టచివరకు ఇదిగో ముక్కు అన్న చందంగా ప్రజల పరిస్థితులు తయారయ్యాయి. కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన వారు సంబంధిత జిల్లా అధికారికి ఫార్వర్డ్ చేస్తారు. ఆ తర్వాత మళ్లీ మండల స్థాయిలో ఉన్న అధికారి చేతికే ఆ సమస్య చేరుతుంది. అలాంటప్పుడు బాధితులు ఫిర్యాదులు చేతబట్టుకొని ఎందుకు ప్రదక్షిణలు చేయాలన్న విషయం ప్రశ్నార్థకమైంది.

### ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఎంత మంది తమ సమస్యలను పరిష్కరించుకున్నారు?

గ్రామీణ ప్రాంతాల నుంచి సమస్యలు చోటు చేసుకున్నాయి పరిష్కరించండి మహాప్రభో అంటూ బాధిత వర్గాలు ప్రతి సోమవారం క్రమం తప్పకుండా ప్రజావాణి కార్యక్రమాన్ని సంప్రదిస్తున్నారు. అలా దరఖాస్తులు చేతబట్టుకొని కలెక్టర్ కార్యాలయాన్ని సంప్రదించిన ఎంతమందికి తమ సమస్యలను పరిష్కరించుకున్నారో తెలియాల్సిన అవసరం ఉంది.

ప్రభుత్వము ఉన్నతాధికారులు గుర్తించాల్సిన విషయం ఏమిటంటే ప్రతి వారం నిర్వహిస్తున్న కార్యక్రమంలో అనేకులు ఫిర్యాదులు చేతబట్టుకొని కలెక్టరేట్ కార్యాలయాన్ని సంప్రదిస్తున్నారంటే సమస్యల ఊబిలో ప్రజలంతా కొట్టుమిట్టాడుతున్న విషయాన్ని గమనించాలి. కలెక్టర్ కార్యాలయాన్ని సంప్రదించి ఫిర్యాదులు చేస్తున్నారంటే గ్రామ, మండల స్థాయిలో అధికార వ్యవస్థ ఎంతగా నిర్లక్ష్యం చేస్తుందో సమర్పిస్తున్న ఫిర్యాదులే నిదర్శనమౌతున్నాయి.

# ప్లేఆఫ్స్‌కు పంజాబ్

## 10 పరుగులతో ఓడిన రాజస్థాన్
## తిప్పేసిన హర్‌ప్రీత్ వధేరా, శశాంక్ మెరుపులు





జైపూర్: లెఫ్టామ్ స్పిన్నర్ హర్‌ప్రీత్ బ్రార్ (3/22) కీలక వికెట్లతో మ్యాచ్‌ను మలుపు తిప్పడంతో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ 10 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించింది. నేహల్ వధేరా (37 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లతో 70), శశాంక్ సింగ్ (30 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 59 నాటౌట్) ధనాధన్ అర్ధ శతకాలతో చెలరేగారు. మరో మ్యాచ్‌లో గుజరాత్ జట్టు ఢిల్లీని ఓడించడంతో పంజాబ్.. పదేళ్ల సుదీర్ఘ విరామానంతరం ప్లే ఆఫ్స్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. చివరిసారిగా 2014లో పేఆఫ్స్ చేరిన పంజాబ్.. ఆ సీజన్‌లో రన్నరప్‌గా నిలిచింది. తొలుత పంజాబ్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 219 పరుగులు చేసింది. శ్రేయాస్ అయ్యర్ (30) రాణించాడు. తుషార్ దేశ్‌పాండే రెండు వికెట్లు పడగొట్టాడు. ఛేదనలో రాజస్థాన్ ఓవర్లన్నీ ఆడి 209/7 స్కోరు మాత్రమే చేసింది. ధ్రువ్ జురెల్ (53), యశస్వి జైస్వాల్ (50) హాఫ్ సెంచరీలు వృథా అయ్యాయి. జెన్సన్, ఒమర్జాయ్ చెరో రెండు వికెట్లు దక్కించుకొన్నారు. హర్‌ప్రీత్ బ్రార్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

ఆరంభం అదిరినా..: రాయల్స్ ఓపెనర్లు జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ (40) తొలి వికెట్‌కు 29 బంతుల్లోనే 79 పరుగులతో ఛేదనను ధాటిగా ఆరంభించారు. అయితే, ఐదో ఓవర్‌లో హర్‌ప్రీత్ బౌలింగ్‌కు దిగడంతో సీన్ మారింది. వైభవ్‌ను అవుట్ చేసిన హర్‌ప్రీత్ బ్రేక్‌ను అందించాడు. ఆ తర్వాత 9వ ఓవర్‌లో జైస్వాల్‌ను పెవిలియన్ చేర్చిన బ్రార్.. రాజస్థాన్ జోరుకు కళ్లెం వేశాడు. శాంసన్ (20)ను ఒమర్జాయ్ అవుట్ చేయగా.. పరాగ్ (13)ను కూడా హర్‌ప్రీత్ బౌల్డ్ చేయడంతో 14 ఓవర్లకు రాజస్థాన్ 146/4తో నిలిచింది. డెత్ ఓవర్లలో జురెల్ ధాటిగా ఆడుతూ ఆశలు రేపాడు. కానీ, ఆఖరి ఓవర్‌లో విజయానికి 22 రన్స్ కావల్సి ఉండగా.. జురెల్, హసరంగ (0)ను అవుట్ చేసిన జెన్సన్ జట్టును గెలిపించాడు.

**తడబడి నిలబడి..:** టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకొన్న పంజాబ్ పవర్‌ప్లేలోనే 34/3తో కష్టాల్లో పడినా.. వధేరా, శశాంక్ సింగ్ అర్ధ శతకాలతో ఆదుకోవడంతో భారీ స్కోరు చేసింది. ఓపెనర్లు ఆర్య (9), ప్రభ్‌సిమ్రన్ (21)ను దేశ్‌పాండే వెనక్కిపంపగా.. ఓవెన్ (0)ను మఫాక డకౌట్ చేశాడు. ఈ దశలో వధేరాకు జతకలసిన కెప్టెన్ అయ్యర్ నాలుగో వికెట్‌కు 67 పరుగుల భాగస్వామ్యంతో ఆదుకొనే ప్రయత్నం చేశాడు. అయితే, అయ్యర్‌ను పరాగ్ క్యాచవుట్ చేయడంతో క్రీజులోకి వచ్చిన శశాంక్ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. కానీ, అర్ధ శతకం పూర్తి చేసుకొన్న వధేరాను ఆకాశ్ అవుట్ చేయడంతో.. ఐదో వికెట్‌కు 58 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఇక, డెత్ ఓవర్లలో శశాంక్, అజ్మతుల్లా ఒమర్జాయ్ (21 నాటౌట్) 24 బంతుల్లో 60 పరుగులు జోడించడంతో.. పంజాబ్ స్కోరు 220 మార్క్‌కు చేరువైంది.

# కోహ్లీ రికార్డు బద్దలు కొట్టిన కేఎల్ రాహుల్



టీ20 క్రికెట్ చరిత్రలో భారత స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఈ ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 8000 పరుగులు పూర్తి చేసిన భారతీయ ఆటగాడిగా ఆయన సరికొత్త రికార్డు సృష్టించాడు. ఈ క్రమంలో టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ పేరిట ఉన్న రికార్డును రాహుల్ అధిగమించడం విశేషం.
ఆదివారం సాయంత్రం ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన కీలక ఐపీఎల్ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున బరిలోకి దిగిన కేఎల్ రాహుల్ ఈ మైలురాయిని చేరుకున్నాడు. ఇన్నింగ్స్ ఆరో ఓవర్‌లో కగిసో రబాడా బౌలింగ్‌లో ఒక ఫోర్, ఒక సిక్స్ బాదిన రాహుల్, ఈ ఫీట్‌ను అందుకున్నాడు. కేవలం 224 టీ20 ఇన్నింగ్స్‌ల్లోనే రాహుల్ 8000 పరుగుల మార్కును చేరుకోగా, విరాట్ కోహ్లీ ఇందుకోసం 243 ఇన్నింగ్స్‌లు తీసుకున్నాడు. అంటే, కోహ్లీ కంటే ఏకంగా 19 ఇన్నింగ్స్‌ల ముందే రాహుల్ ఈ ఘనతను సాధించాడు.
ప్రపంచవ్యాప్తంగా చూసుకుంటే, టీ20ల్లో అత్యంత వేగంగా 8000 పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో కేఎల్ రాహుల్ మూడో స్థానంలో నిలిచాడు. వెస్టిండీస్ దిగ్గజం క్రిస్ గేల్ (213 ఇన్నింగ్స్‌లు) అగ్రస్థానంలో ఉండగా, పాకిస్థాన్‌కు చెందిన బాబర్ ఆజమ్ (218 ఇన్నింగ్స్‌లు) రెండో స్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ (243 ఇన్నింగ్స్‌లు) నాలుగో స్థానంలో, పాకిస్థాన్ ఆటగాడు మహమ్మద్ రిజ్వాన్ (244 ఇన్నింగ్స్‌లు) ఐదో స్థానంలో కొనసాగుతున్నారు. తన టీ20 కెరీర్‌లో రాహుల్ ఇప్పటివరకు ఆరు సెంచరీలు, 69 అర్ధసెంచరీలు నమోదు చేయడం, వివిధ ఫార్మాట్లు, లీగ్‌లలో అతని నిలకడైన ప్రదర్శనకు నిదర్శనం.
ఈ మ్యాచ్‌కు ముందు, 8000 పరుగుల మైలురాయిని అందుకోవడానికి రాహుల్‌కు 33 పరుగులు అవసరం కాగా, పవర్‌ప్లేలోనే వేగంగా ఆడి ఆ లక్ష్యాన్ని చేరుకున్నాడు. కాగా, ఈ సీజన్‌లో చాలా మ్యాచ్‌ల్లో నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేసిన రాహుల్‌ను, ప్లేఆఫ్ రేసులో కీలకమైన చివరి దశ మ్యాచ్‌ల నేపథ్యంలో ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం ఓపెనర్‌గా ప్రమోట్ చేసింది.



# లక్నోపై సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయం

%ఐపిఎల్‌లో భాగంగా సోమవారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. సన్‌రైజర్స్ గెలుపుతో లక్నో ప్లేఆఫ్ రేసు నుంచి నిష్క్రమించింది. కచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్‌లో ఓటమి పాలు కావడంతో లక్నో నాకౌట్ ఆశలు గల్లంతయ్యాయి. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 205 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్లు మిఛెల్ మార్ష్ (65), మార్‌క్రమ్ (61) శుభారంభం అందించారు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ 18.2 ఓవర్లలోనే 4 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయాన్ని అందుకుంది. అభిషేక్ శర్మ 20 బంతుల్లోనే ఆరు ఫోర్లు, 4 సిక్సర్లతో 59 పరుగులు చేసి జట్టును గెలిపించాడు. ఇషాన్ (35), క్లాసెన్ (47), కమిందు మెండిస్ (32) తమవంతు సహకారం అందించారు.

# ఓపెనర్ల విధ్వంసం..
# గుజరాత్ చేతిలో ఢిల్లీ చిత్తు !



ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో భాగంగా నేడు ఢిల్లీ వేదికగా జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ జట్టు ఘన విజయం సాధించింది. గుజరాత్ ఓపెనర్ల విధ్వంసంతో ఢిల్లీ జట్టు ఘోరంగా ఓడిపోయింది. 200 పరుగుల టార్గెట్ తో బరిలోకి దిగిన గుజరాత్.. ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా లక్ష్యాన్ని ఛేదించింది.
ఓపెనర్లు సాయి సుదర్శన్ (61 బంతుల్లో 108) సెంచీరతో విజృంభించాడు. మరోవైపు కెప్టెన్ శుభమన్ గిల్ సైతం (53 బంతుల్లో 93) దంచేశాడు. వీరిద్దరూ కలిసి ఢిల్లీ బౌలర్లకు చుక్కలు చూపించారు. దీంతో గుజరాత్ జట్టు 10 వికెట్ల తేడాతో విజయం సాధించింది.



# క్రికెటర్లకు పెయిడ్ ఫ్యాన్స్ ఉన్నారు

న్యూఢిల్లీ: కొందరు క్రికెటర్లకు పెయిడ్ ఫ్యాన్స్ ఉన్నారని భారత జట్టు మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. అయితే ఆ క్రికెటర్లు ఎవరో అతడు వెల్లడించలేదు. ఓ క్రీడా చానెల్ చర్చలో హర్భజన్ మాట్లాడుతూ 'ఆడినంత కాలం ధోనీ ఐపీఎల్‌లో కొనసాగాలి. మహీ ఇంకా ఐపీఎల్ ఆడాలని అతడి ఫ్యాన్స్ బలంగా కోరుకుంటున్నారు. వారంతా ధోనీకి నిజమైన అభిమానులు. అయితే సోషల్ మీడియాలో కొందరు ఫ్యాన్స్ ఉంటారు. వారు మాత్రం డబ్బులు తీసుకొనే అభిమానులు. వారిని వదిలేయండి. వారిపై చర్చ సాగిస్తే దానికి అంతూ..దరీ ఉండదు' అని వ్యాఖ్యానించాడు. అదే చర్చలో పాల్గొన్న మరో భారత ఆటగాడు ఆకాశ్ చోప్రా కల్పించుకొని 'భజ్జీ భాయ్..మరీ అలా నిజాలు చెప్పకు' అని నవ్వుతూ అన్నాడు.





# హెడ్‌కు కొవిడ్

న్యూఢిల్లీ: సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ కొవిడ్ బారిన పడ్డాడు. దీంతో అతను సోమవారం లఖ్‌నవూ జట్టుతో జరిగే మ్యాచ్‌కు అందుబాటులో ఉండడం లేదని సన్‌రైజర్స్ చీఫ్ కోచ్ వెటోరి ఆదివారం ప్రకటించాడు. అయితే.. హెడ్‌కు ఎప్పుడు, ఎక్కడ వైరస్ సోకిందన్న విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. పూర్తిగా కోలుకున్న తర్వాత హెడ్ జట్టుతో కలుస్తాడని తెలిపాడు.

# బెల్లంకొండ భైరవం ట్రైలర్.. యాక్షన్ వేరే లెవెల్..

టాలీవుడ్ యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ లీడ్ రోల్ లో నటిస్తున్న లేటెస్ట్ మూవీ భైరవం. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాలో టాలెంటెడ్ హీరోలు నారా రోహిత్, మంచు మనోజ్ పవర్ ఫుల్ రోల్స్ లో యాక్ట్ చేస్తున్నారు. ఆనంది, అదితి శంకర్, దివ్య పిళ్లై హీరోయిన్స్ గా యాక్ట్ చేస్తున్నారు. జయసుధ కీలక పాత్రలో కనిపించనున్నారు.

తమిళంలో సూపర్ హిట్ గా నిలిచిన గరుడన్ కు రీమేక్ గా భైరవం తెరకెక్కగా.. తెలుగు నేటివిటీకి తగ్గట్టు మేకర్స్ మార్పులు చేశారు. అయితే ఇప్పటికే భైరవంపై ఆడియన్స్ లో మంచి అంచనాలు నెలకొన్నాయి. పోస్టర్స్, సాంగ్స్, టీజర్ అన్నీ మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. మూవీ కచ్చితంగా వర్కౌట్ అవుతుందన్న ఫీలింగ్ అందరిలో ఏర్పడింది.దీంతో మూవీ టీమ్ ఫుల్ జోష్ లో ఉంది. తాజాగా ట్రైలర్ ను రిలీజ్ చేసింది. 'పవిత్రాణాయ సాధూనాం.. వినాశాయ చదుష్కృతాం.. ధర్మస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే' అంటూ భగవద్గీతలోని శ్లోకంతో ట్రైలర్ పవర్ ఫుల్ గా స్టార్ట్ అయింది. ఆ తర్వాత 'కృష్ణుడు గీతలో శ్రీకృష్ణుడు చెప్పినట్లు ధర్మాన్ని కాపాడటం కోసం దేవుడే ఏదో రూపంలో వస్తాడు' అంటూ జయసుధ చెబుతున్న డైలాగ్ బ్యాక్ గ్రౌండ్ లో వస్తుంది.

అప్పుడే బెల్లంకొండ శ్రీనివాస్ ఓ రేంజ్ ఎలివేషన్స్ తో ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత నారా రోహిత్, మంచు




మనోజ్ తో పాటు హీరోయిన్స్ ను పరిచయం చేశారు మేకర్స్. జయసుధ కీలక పాత్రలో నటిస్తున్నట్లు క్లియర్ గా తెలుస్తోంది. ముగ్గురు హీరోలకు సినిమాలో మేకర్స్ అదిరిపోయే రీతిలో ఎలివేషన్స్ ఇచ్చినట్లు ట్రైలర్ ద్వారా స్పష్టంగా అర్థమవుతుంది.ముగ్గురు మిత్రులు.. ఓ ఆలయం చుట్టూ సాగే యాక్షన్ మూవీగా తెరకెక్కించినట్లు తెలుస్తోంది. అమ్మవారి నగలు, భమికి సంబంధించిన పట్టా పేపర్స్ ను కాపాడేందుకు యువకులు ఏం చేశారన్నది ఆసక్తిని కలిగిస్తోంది. బెల్లంకొండ శ్రీనివాస్ తనలోని టాలెంట్ మొత్తాన్ని చూపించినట్లు క్లియర్ గా కనిపిస్తోంది. గతంలో కంటే ఈసారి కథానాయకుడిగా మరింత పవర్ఫుల్ గా కనిపిస్తున్నాడు. ఇక కీలక పాత్రల్లో నటించిన మంచు మనోజ్, నారా రోహిత్ సినిమా కోసం బాగానే కష్ట పడినట్లు స్పష్టంగా అర్థమవుతోంది.

శ్రీ చరణ్ పాకాల అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ట్రైలర్ కు మెయిన్ అసెట్ గా మారింది. రాధామోహన్ ప్రొడక్షన్ వాల్యూస్ రిచ్ గా ఉన్నాయి. ముఖ్యంగా ట్రైలర్ లోని డైలాగ్స్ గూస్ బంప్స్ తెప్పిస్తున్నాయి. 'ఈ సారి ఉత్సవాల్లో తెగేది మేక కాదురా పీక'.. 'చనిపోయిన వాళ్లను తగలబెట్టడం మన ఆచారం, వాళ్లతో పాటు మన భవిష్యత్తును తగలెట్టేసుకోవడం మూర?త్వం'.. ఎదుటోడు మన మీద కన్నేసే లోపే మనం వాడి మీద మన్నేసెయ్యాలి.. మన వాళ్ల కోసం మన వాళ్లనే చంపుకునే మహాభారతం..' అంటూ ముగ్గురు హీరోలు చెప్పిన డైలాగ్స్.. సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. మరి చూడాలి మూవీ ఏ రేంజ్ లో హిట్ అవుతుందో..

# అమరావతి టూ ముంబై ఓజీ రౌండ్లు



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓజీషూటింగ్ కి హాజరవుతోన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే షూటింగ్ జరుగుతుంది. ఈ నేపథ్యంలో పవన్ సెట్స్ కు వెళ్తున్నారు. వీలైనంత త్వరగా చిత్రీకరణ పూర్తి చేయాలని పవన్ కూడా యాక్టివ్ గా పనిచేస్తున్నారు. గ్యాంగ్ స్టర్ స్టోరీ కావడంతో ముంబైలో చాలా భాగం షూటింగ్ ప్లాన్ చేసారు. ఇప్పటికే కొన్ని షెడ్యూల్స్ కూడా పూర్తిచేసారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ షెడ్యూల్ అనంతరం కొత్త షెడ్యూల్ మళ్లీ ముంబైలో ప్లాన్ చేస్తున్నారుట.దీంతో పవన్ కూడా ముంబై వెళ్లాల్సి ఉంటుందని తెలుస్తోంది. అయితే ఈవారంలోనే కేబినేట్ మీటింగ్ కూడా ఉంది. దానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తప్పక హాజరవ్వాలి. ఈ మీటింగ్ అనంతరం పవన్ ముంబై షెడ్యూల్ లో జాయిన్ అవుతారని తెలుస్తోంది. దాదాపు రెండు వారాల పాటు పవన్ టీమ్ తో ముంబైలోనే ఉంటారని సమాచారం. మధ్యలో అవసరమైతే పవన్ అమరావతికి రావాల్సి ఉంటుంది.కేబినేట్ సమావేశంపై మళ్లి రివ్యూ సమావేశం ఉండొచ్చు. భేటీకి సంబంధించిన పనులు కూడా ప్రారంభ మవుతాయి. వాటిని కూడా పవన్ పర్యవేక్షించే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో పవన్ ముంబై టూ అమరావతి రౌండ్లు వేయాల్సిందే. ఇప్పటికే షూటింగ్ డిలే అయిన నేపథ్యంలో ఈసారి మాత్రం ఎలాంటి ఆలస్యానికి ఛాన్స్ ఇవ్వకుండా పూర్తి చేయాలని పవన్ సైతం పట్టుదలతో ఉన్నారు.ఇటీవలే వీరమల్లు..భగత్ సింగ్ నిర్మాతలకు పారితోషికం విషయంలో మినహాయింపులు ఇచ్చిన సంగతి తెలిసిందే. సినిమాలు ఆలస్యమైన నేపథ్యంలో అడ్వాన్సులతో సరిపెట్టుకుంటానని..బ్యాలెన్స్ అమౌంట్ ఇవ్వొద్దని ..ఆ డబ్బును సినిమాకు ఖర్చు చేసి మంచి రిలీజ్ చేసుకోమని సూచించినట్లు ప్రచారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే.

# 'కన్నప్ప' నుంచి కౌంట్‌డౌన్ పోస్టర్..

## శివుడిగా ఆకట్టుకుంటున్న అక్షయ్ కుమార్




టాలీవుడ్ డైనమిక్ స్టార్ మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న విషయం తెలిసిందే. దీంతో ఇప్పటికే చిత్రబృందం ప్రమోషనల్ కార్యక్రమాలను జోరుగా నిర్వహిస్తోంది. ఇక, ఇప్పటికే విడుదలైన సినిమా పోస్టర్లు, టీజర్‌లు, పాటలు 'కన్నప్ప' పై భారీ అంచనాలు పెంచేశాయి. ఈ క్రమంలో తాజాగా మేకర్స్ మూవీ నుంచి కౌంట్‌డౌన్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో శివుడి పాత్రధారి అక్షయ్ కుమార్ మెస్మరైజింగ్ లుక్ ఆకట్టుకుంటోంది. "జూన్ 27న 'కన్నప్ప' వస్తోంది. ఇంకా 40 రోజులు మిగిలి ఉన్నాయి" అనే క్యాప్షన్‌తో మంచు విష్ణు ఈ పోస్టర్‌ను 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) వేదికగా షేర్ చేశారు. ఇక, బాలీవుడ్ డైరెక్టర్ ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ ఎపిక్ మూవీలో రెబల్ స్టార్ ప్రభాస్ అతిథి పాత్రలో కనిపించనున్నారు. అలాగే మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్ లాంటి స్టార్స్ ఇతర కీలక పాత్రలు పోషించారు.

# బాలీవుడ్ మేకర్స్ దృష్టిని ఆకర్షిస్తున్న డ్రాగన్ బ్యూటీ..?

ఒక్క సినిమా హీరోయిన్ ఫేట్ మార్చేస్తుంది అని చాలా మంది కథానాయికల కెరీర్ లో ప్రూవ్ అయ్యింది. ఇప్పుడు అదే తరహాలో ఒక హీరోయిన్ ని ఓవర్ నైట్ స్టార్ ని చేసింది. అంతకుముందు నుంచి సినిమాలు చేస్తున్నా కూడా ఒక సినిమాలో అది కూడా ఆమె చేసిన సెకండ్ హీరోయిన్ రోల్ తో సూపర్ పాపులర్ అయ్యింది. ఇంతకీ ఎవరా హీరోయిన్ అంటే డ్రాగన్ బ్యూటీ కయదు లోహార్ అని తెలుస్తుంది. కోలీవుడ్ లో పలు సినిమాల్లో నటించిన అమ్మడు శ్రీవిష్ణు చేసిన అల్లూరి సినిమాలో హీరోయిన్ గా చేసింది.ఐతే అప్పుడు అసలేమాత్రం జనాల దృష్టిలో పడని కయదు రీసెంట్ గా ప్రదీప్ రంగనాథ్ చేసిన డ్రాగన్ సినిమాతో అదరగొట్టేసింది. సినిమాలో ప్రదీప్ ఫస్ట్ హాఫ్ అనుపమని లవ్ చేస్తాడు సెకండ్ హాఫ్ లో కయదుతో పెళ్లికి రెడీ అవుతాడు. డ్రాగన్ సినిమాలో కయదు ఎంట్రీ మామూలుగానే అనిపించినా సినిమా నడుస్తున్నా కొద్దీ ఆమె నచ్చేస్తుంది. ఒకదశలో కయదుతో ప్రేమలో పడేలా చేస్తుంది. ఇక అమ్మడి గ్లామర్ షోకి కూడా కుర్రాళ్లు ఫిదా అయిపోయారు.సో అలా కయదు లోహార్ డ్రాగన్ సినిమాతో సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. ఆ సినిమా రిలీజ్ తర్వాత ఆమె సోషల్ మీడియా ఫాలోవర్స్ కూడా బీభత్సంగా పెరిగారు. మరోపక్క కయదు లోహార్ తెలుగులో విశ్వక్ సేన్ సరసన ఫంకీ సినిమాలో ఛాన్స్ అందుకుంది. ఆ సినిమాతో అమ్మడు మరోసారి తెలుగు ఆడియన్స్ ముందుకు వస్తుంది. ఐతే సౌత్ ఆడియన్స్ ని ఎప్పటికప్పుడు వాచ్ చేస్తున్న ముంబై మేకర్స్ కయదు మీద ఉన్న ఈ బజ్ చూసి ఆమెని అక్కడ సినిమాల్లోకి తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నారట. ఓ విధంగా ఇది గొప్ప విషయమని చెప్పొచ్చు.డ్రాగన్ సినిమాతో కయదు నిజంగానే తన సత్తా చాటి అదరగొట్టే ఛాన్స్ లు అందుకుంటుంది. అమ్మడు ఇటు సౌత్ తో పాటు బాలీవుడ్ లో కూడా ఛాన్స్ అందుకుంటే మాత్రం అక్కడ ఆడియన్స్ ని కూడా తన బుట్టలో వేసుకునే ప్రయత్నం చేస్తుందని చెప్పొచ్చు. నిజంగానే కయదు బాలీవుడ్ షిఫ్ట్ అయితే మాత్రం అక్కడే టాప్ రేంజ్ కి వెళ్లే ఛాన్స్ లు ఉన్నాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.



# ప్రభాస్ తో చేసినా

## లక్ కలిసి రాలేదు..!



మోడల్ గా రాణించి ఆ తర్వాత హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి కెరీర్ మొదట్లో అవమానాలు ఎదుర్కొని ఆ తర్వాత వరుస విజయాలతో అదరగొట్టింది అందాల భామ కృతి సనన్. మోడలింగ్ లో ఆమె రేంజ్ వేరు అనిపించుకున్న తర్వాత తెలుగులో సూపర్ స్టార్ మహేష్ తో 1 నేనొక్కడినే సినిమాతో ఆమె సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇచ్చింది. ఐతే ఆ సినిమా కమర్షియల్ గా పెద్దగా వర్క్ అవుట్ కాలేదు ఆ తర్వాత తెలుగులోనే నాగ చైతన్యతో దోచెయ్ సినిమా చేసింది కృతి సనన్. ఐతే అలా చిన్నగా బాలీవుడ్ షిఫ్ట్ అయ్యి అక్కడ వరుస ఛాన్స్ లు అందుకుంది. ! సినిమాలు వెబ్ సీరీస్ లు ఇలా హిందీ ఆడియన్స్ ని మెప్పిస్తూ వచ్చింది. ఐతే ఏమైందో ఏమో కానీ సడెన్ గా అమ్మడి కెరీర్ గ్రాఫ్ పడిపోయింది. బాలీవుడ్ లో ఆమెకు ఉన్న క్రేజ్ ని చూసే రెబల్ స్టార్ చేసిన ఆదిపురుష్ సినిమాలో ఛాన్స్ ఇచ్చారు. అందులో సీత పాత్రలో కృతి సనన్ ఇంప్రెస్ చేసింది. ఐతే ఆ సినిమా కూడా డిజాస్టర్ అవ్వడం వల్ల కృతి సనన్ మరింత ఇబ్బందుల్లో పడింది. ఆదిపురుష్ తర్వాత మరో రెండు సినిమాలు చేసినా లాభం లేకుండా పోయింది ఐతే లాస్ట్ ఇయర్ వచ్చిన క్రూ సినిమాతో కాస్త బెటర్ అనిపించుకుంది కృతి సనన్. ప్రస్తుతం అమ్మడు తెరె ఇష్క్ మైన్ సినిమాలో నటిస్తుంది. ధనుష్ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాతో మరోసారి బాలీవుడ్ లో తన స్టామినా ప్రూవ్ చేసుకోవాలని చూస్తుంది కృతి సనన్. ఈ సినిమా టీజర్ తోనే ఆడియన్స్ కి షాక్ ఇచ్చేలా చేశారు మేకర్స్. కృతి సనన్ తో పాటు ఈ సినిమా ధనుష్ కి కూడా సంథింగ్ స్పెషల్ గా ఉంటుందని అనిపిస్తుంది. కృతి సనన్ మాత్రం ఈ సినిమా మీద చాలా హోప్స్ పెట్టుకుంది. తప్పకుండా అమ్మడు తన మార్క్ నటనతో ఆకట్టుకుంటుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. ఐతే ప్రభాస్ కృతి సనన్ జోడీ బాగుంది వాళ్లు చేసిన ఆదిపురుష్ ని పక్కన పెట్టి మళ్లీ ప్రభాస్ తో ఒక యాక్షన్ సినిమాలో కృతి సనన్ ని హీరోయిన్ గా ఫిక్స్ చేస్తే బాగుంటుందని ఆడియన్స్ అంటున్నారు.

# సల్మాన్, అక్షయ్‌లని వెనక్కి నెట్టిన దళపతి!



పదేళ్ల క్రితం ఓ హీరో వంద కోట్ల క్లబ్‌లో చేరడం అంటే మామూలు విషయం కాదు. ఆ నెంబర్ గురించి ఆలోచించే వారే కాదు. కానీ %-%బాహుబలి%-% తరువాత సినిమాల బిజినెస్‌కు సంబంధించిన గేమ్ మొత్తం మారిపోయింది. బిజినెస్‌ని కొత్త కోణంలో చూడటం మొదలు పెట్టారు. లెక్కలూ మారిపోయాయి. ఇప్పుడు టాప్ స్టార్ల సినిమా హిట్ అంటే రూ.500 కోట్లు లేదా రూ.కోట్లు అనే ట్రెండ్ మొదలైంది.

దీంతో స్టార్ హీరో సినిమా వంద కోట్లు రాబట్టడం అన్నది చాలా సర్వసాధరణగా మారింది. ఇప్పుడు రూ.200 కోట్లు రాబడితేనే గొప్పగా భావిస్తున్నారు. గత పదేళ్లలో %-%బాహుబలి%-%ని మినహాయించి రూ.200 కోట్లు రాబట్టిన సినిమాలు తక్కువే. చాలా వరకు స్టార్లు ఈ మొత్తాన్ని దక్కించుకోవాలని ప్రయత్నించి విఫలమయ్యారు కూడా. కానీ తమిళ స్టార్ హీరో దళపతి విజయ్ మాత్రం ఎనిమిది సార్లు ఈ ఫీట్‌ని సాధించిన హీరోగా నిలిచి ఆశ్చర్యపరిచాడు.బాలీవుడ్ హీరోలు సల్మాన్‌ఖాన్, అక్షయ్ కుమార్‌లకు సాధ్యం కానీ ఫీట్‌ని దక్కించుకుని వారిని రేసులో వెనక్కి నెట్టడం విశేషం. 2017లో విజయ్, అట్లీల కాంబినేషన్‌లో వచ్చిన %-%మెర్సల్%-% మూవీ రూ. 200 కోట్ల మార్కుని దాటి వసూళ్లని రాబట్టింది. అదే తరహాలో సర్కార్, బిగిల్, మాస్టర్, బీస్ట్, వారీసు, లియో చిత్రాలు కూడా 200 కోట్లకు మించి వసూళ్లని దక్కించుకని విజయ్ సత్తా ఏంటో నిరూపించాయి.లోకేష్ కనగరాజ్ డైరెక్షన్‌లో లోకేష్ సినిమాఇక్ యూనివర్స్‌లో భాగంగా తెరకెక్కిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద వరల్డ్ వైడ్‌గా రూ.600 కోట్లకు మించి వసూళ్లని సొంతం చేసుకుంది. ఇక వెంకట్ ప్రభుతో చేసిన %-%ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్%-% రూ.400 కోట్లకు పైనే రాబట్టింది. ప్రస్తుతం విజయ్ నటిస్తున్నభారీ పాన్ ఇండియా మూవీ %-%జన నాయగన్%-%. హెచ్ వినోద్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీతో విజయ్ సినిమాలకు గుడ్‌బై చెప్పబోతున్నాడు. ఈ సినిమా తరువాత రాజకీయాలకే పరిమితం కాబోతున్నాడు.

రాజకీయపార్టీని ఇటీవలే ప్రకటించి వచ్చే తమిళనాడు ఎన్నికల కోసం సిద్ధం అఉవతున్నాడు. దీంతో %-%జన నాయగన్%-%పై సర్వత్రా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. పూజా హెగ్డే, శృతిహాసన్, ప్రియమణి, బాబీ డియోల్, %-%ప్రేమలు%-% ఫేమ్ మమితా బైజు, వరలక్ష్మీ శరత్‌కుమార్, నరేన్, ప్రకాష్ రాజ్, గౌతమ్ మీనన్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీపై ఉన్న క్రేజ్‌తో నాన్ థియేట్రికల్ హక్కులు భారీ మొత్తానికి అమ్ముడు పోయాయి. ఓటీటీ స్ట్రీమింగ్ హక్కుల్ని తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ భాషలకు గానూ అమెజాన్ ప్రైమ్ రూ.121 కోట్లకు దక్కించుకోగా, శాటిలైట్ హక్కుల్ని సన్ టీవీ రూ.68 కోట్లకు సొంతం చేసుకుంది. అంటే థియేట్రికల్ బిజినెస్‌కు ముందే %-%జన నాయగన్%-% రూ189 కోట్లని దక్కించుకోవడం విశేషం.